(Telugu Version) | Part – III | Time: 3 hours

COMMERCE

Total no. of questions:32 | Paper -I | Max. Marks : 100

**PART-1** | **MARKS: 50**

## SECTION - A

ఈ క్రింది వానిలో ఏవైనా **2** ప్రశ్నలకు సమాధానాలు **40** పంక్తులకు మించకుండా వ్రాయుము. **(2x10=20)**

1. సొంత వ్యాపారాన్ని నిర్వచించి, దాని వల్ల కలిగే ప్రయోజనాలను, పరిమితులను వివరించండి
2. జాయింట్ స్టాక్ కంపెనీ అనగానేమి? వాటి లక్షణాలేవి ?
3. వివిధ విత్త మూలాధారాల ఎంపికను ప్రభావితం చేసే కారకాలను పేర్కొనండి.

## SECTION -B

ఈ క్రింది వానిలో ఏవైనా **4** ప్రశ్నలకు సమాధానం **20** పంక్తులకు మించకుండా వ్రాయండి. **(4x5=20)**

4. పరిశ్రమ అనగానేమి? వివిధ రకాలైన పరిశ్రమలను వివరించండి. ఉదాహరణలివ్వండి.
5. ఏవైనా ఐదు భాగస్తుల రకాలను వివరించండి.
6. ఒక వ్యాపార సంస్థకు అవసరమైన వివిధ రకాల మూలధనాన్ని పేర్కొనండి.
7. MSME ల చట్టం 2006 ప్రకారం ఉత్పత్తి సంస్థలను నిర్వచించండి.
8. బహుళ జాతి సంస్థల వల్ల స్వదేశానికి కలిగే ఏవైనా నాలుగు ప్రయోజనాలు వివరించండి.
9. e- వ్యాపార వ్యవహారాలవల్ల సమాజానికి కలిగే ప్రయోజనాలు తెలపండి.

## SECTION -C

ఈ క్రింది వానిలో ఏవైనా **5** ప్రశ్నలకు **5** పంక్తులకు మించకుండా సమాధానాలు వ్రాయుము. **(5x2=10)**

10. వ్యాపారాన్ని నిర్వచించండి.
11. వాణిజ్యము.
12. భాగస్వామ్య సంస్థ
13. సొంత వ్యాపారం యొక్క ఏవైనా రెండు లక్షణాలు వ్రాయండి.
14. ప్రభుత్వ కంపెనీ అనగానేమి?
15. కనీసపు చందా.
16. స్థిర మూలధనం.
17. ప్రపంచీకరణ

**PART-II** **(Marks - 50)**

## SECTION-D

ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి. **(1x20=20)**

18. క్రింద ఇచ్చిన అంకణా నుంచి వర్తకపు ఖాతా, లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ తయారు చేయండి

అంకణా

| డెబిట్ నిల్వలు | మొత్తం | క్రెడిట్ నిల్వలు | మొత్తం? |
|---|---|---|---|
| ఋణగ్రస్తులు | 16,300 | మూలధనం | 40,000 |
| నగదు | 12,500 | అమ్మకాలు | 9,000 |
| ఫర్నీచర్ | 10,000 | కొనుగోలు వాపసులు | 500 |
| కొనుగోళ్ళు | 3,500 | ఋణదాతలు | 2,500 |
| అమ్మకాల వాపసులు | 300 | | |
| ప్రారంభపు సరుకు | 2,000 | | |
| అద్దె, పన్నులు | 750 | | |
| బీమా | 350 | | |
| వేతనాలు | 800 | | |
| రవాణా | 500 | | |
| డిస్కౌంట్ | 650 | | |
| నూనె, ఇంధనం | 550 | | |
| సొంత వాడకాలు | 2,900 | | |
| అమ్మకాల రవాణా | 300 | | |
| స్టేషనరీ | 600 | | |
| మొత్తం | 52,000 | మొత్తం | 52,000 |

ముగింపు సరుకు : ₹2,600

## SECTION - E

<u>ఈ క్రింది వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి. **(1x10=10)**</u>

19. క్రింద ఇచ్చిన Mr. జోసెఫ్ యొక్క వివరాల నుంచి మూడు వరుసల నగదు చిట్టాను తయారు చేయండి.

| 2014 | మొత్తం (₹) | |
|---|---|---|
| జూన్ 1 చేతిలో నగదు | 10,000 | |
| బ్యాంకులో నగదు | 5,000 | |
| జూన్ 4 నగదు అమ్మకాలు | 3,500 | |
| జూన్ 6 B కి జారీ చేసిన చెక్కు | 2,950 | |
| డిస్కౌంట్ | 50 | |
| జూన్ 7 R నుంచి వచ్చిన నగదు | | 1,200 |
| చెక్కు | 2,500 | |
| డిస్కౌంట్ | 100 | |
| (చెక్కును బ్యాంకుకు పంపడమైనది) | | |
| జూన్ 12 ఆఫీసు అవసరాలకు బ్యాంకు నుంచి తీసిన నగదు | | 800 |
| జూన్ 20 చెక్కు ద్వారా జీతాల చెల్లింపు | | 1,000 |

20. బి.బి.ఆర్.లిమిటెడ్ వారి నగదు చిట్టా బ్యాంకు వరుస డెబిట్ నిల్వ ₹15,000. పాస్ బుక్ నిల్వతో పోల్చగా వ్యత్యాసం కలదు. కింది వివరాలతో బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక తయారు చేసి పాస్ బుక్ నిల్వను కనుక్కోండి.

(a) జారీ చేసిన చెక్కులు ఇంకా దాఖలు కానివి ₹ 4,200.

(b) బ్యాంకు కి పంపిన వసూలు కాని చెక్కులు ₹ 5,600

(C) నగదు పుస్తకం వసూళ్ళ వరుస అధికంగా కూడటం జరిగింది? 300
(d) సంస్థ కరెంటు ఖాతాపై జారీ చేసిన చెక్కు పొరపాటుగా సేవింగ్స్ ఖాతా నుంచి చెల్లించాడు ₹ 2,100.
(e) వసూలు కోసం బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులను నగదు పుస్తకంలో నమోదు చేయడం మరిచిపోయారు ₹ 900.

## SECTION-F

ఈ క్రింది వాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. (2x5=10)

21. వివిధ రకాలైన ఖాతాలు వాటి డెబిట్, క్రెడిట్ సూత్రములు వ్రాయండి.

22. ఈ క్రింద ఇచ్చిన వివరాలతో రాము ఖాతాను తయారు చేయండి.

| 2015 | మొత్తం (₹) | |
|---|---|---|
| ఆగష్టు 1 రాముకి చెల్లించవలసిన బాకీ నిల్వ | | 4,400 |
| 5 రాము నుంచి కొన్న సరుకు | 1,500 | |
| 10 రాము కి అమ్మిన సరుకు | 1,200 | |
| 13 రాము నుంచి వచ్చిన చెక్కు | 1,000 | |
| 17 రాముకి చెల్లించిన నగదు | 100 | |
| 23 రాము వాపసు చేసిన సరుకు | 200 | |
| 29 రాము నుంచి కొన్న సరుకు | 500 | |

( రాము ఖాతాను 5% డిస్కౌంట్ తో పరిష్కారం చేశారు).

23. ఈ క్రింది వ్యవహారాలను సరైన సహాయక చిట్టాలలో చూపండి.

| 2016 | మొత్తం (₹) | |
|---|---|---|
| మే 1 రాజుకి సరుకు అమ్మకాలు | | 6,500 |
| 3 మణికి అమ్మిన సరుకు | 6,000 | |
| 8 వినయ్ నుంచి సరుకు వాపసులు | | 700 |
| 11 రాజ్ కుమార్ కి అమ్మకాలు | 12,000 | |
| 14 భానుకి అమ్మిన సరుకు | 11,000 | |
| 17 రాజ్ కుమార్ నుండి సరుకు వాపసులు | | 2,000 |
| 21 ఆనంద్ కి సరుకు అమ్మకాలు | 9,000 | |

24. ఈ క్రింది నిల్వల నుంచి స్నిగ్ధ అంకణా తయారు చేయండి.

| వివరాలు | మొత్తం (₹) | వివరాలు | మొత్తం(?) |
|---|---|---|---|
| బ్యాంకులో నగదు | 35,000 | చేతిలోనగదు | 10,000 |
| జీతాలు | 2,000 | కొనుగోళ్ళు | 2,00,000 |
| అమ్మకాలు | 2,25,000 | ప్రారంభపు సరుకు | 20,000 |
| భవనాలు | 20,000 | చెల్లింపు బిల్లులు | 5.000 |
| వసూలు బిల్లులు | 5,000 | మూలధనం | 62,000 |

## SECTION - G

ఈ క్రింది వాటిలో ఏవైనా అయిదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. (5x2=10)

25. బుక్ కీపింగ్ అంటే ఏమిటి?

26. ఖాతా అంటే ఏమిటి

27. ఈ క్రింది వ్యవహారాలకు చిట్టా పద్దులు వ్రాయండి.

| 2018 | మొత్తం (₹) | |
|---|---|---|
| జులై 1 వ్యాపారం కోసం తెచ్చిన నగదు | | 90,000 |
| 10 ఫర్నీచర్ కొనుగోలు | 15,000 | |
| 15 సరుకు అమ్మకాలు | 10,000 | |
| 25 చెల్లించిన విద్యుత్ బిల్లు | | 1,000 |

28. ఇన్వాయిస్.

29. 2018 ఏప్రిల్ 1 న కింది వివరాలకు ప్రారంభ పద్దు వ్రాయండి.

| | మొత్తం (₹) | |
|---|---|---|
| చేతిలో నగదు | 5,000 | |
| యంత్రాలు | 20,000 | |
| సరుకు | | 10,000 |
| వివిధ ఋణగ్రస్తులు | 18,000 | |
| వివిధ ఋణదాతలు | 9,000 | |
| ఫర్నీచర్ | 12,000 | |
| చెల్లింపు బిల్లులు | | 11,000 |

30. అంకణా యొక్క రెండు లాభాలు వ్రాయండి.

31. మూలధన వ్యయము.

32. సొంత వాడకాలు.